ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.08.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఖేలో ఇండియా డైలాగ్'ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు.

2. అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతను బలోపేతం చేయడంలో ముఖ్య భూమిక పోషించే ఇ-శ్రమ్ పోర్టల్ ఈరోజుతో ఐదేళ్లు పూర్తి చేసుకుంది.

3. మిలాద్-ఉన్-నబీ, ఓనం పండగల సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద, జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌పై 19-9 తేడాతో విజయం సాధించి గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్‌లోకి దూసుకెళ్లారు.

--------------------------------

**PM-KHELO INDIA DIALOGUE**

ఖేలో ఇండియా డైలాగ్'ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు. జాతీయ క్రీడా దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా 'మేరా యువా భారత్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలోని ప్రతి జిల్లాలో గల రెండు కళాశాలల యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దేశ క్రీడా ఆశయాలతో యువత మమేకం కావడానికి ఇదొక మార్గాన్ని అందిస్తుంది. అంతేకాకుండా, దేశ యువజన, క్రీడా వ్యవస్థపై జరిగే చర్చల్లో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత

యువకులు, MY భారత్ స్వచ్ఛంద కార్యకర్తలు, స్థానిక క్రీడాకారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో చర్చలు జరుపుతారు. యువకులు తమ స్వంత ఆలోచనలు, దృక్పథాలు, ఆకాంక్షలను వ్యక్తపరిచేందుకు ఆహ్వానించే 'యువ సంవాద్' ఈ కార్యక్రమ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. దేశ క్రీడా ప్రయాణంలో యువత భాగస్వామ్యం కావడానికి, వారి ఆకాంక్షలను పంచుకోవడానికి యువజన నేతృత్వంలోని 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు 'ఖేలో ఇండియా డైలాగ్' దోహదపడుతుంది.

**NSD**

------------------------

**PM PRAGATHI**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో జరిగిన 53వ ప్రగతి సమావేశనికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 30 వేల కోట్ల రూపాయల విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులను మోదీ సమీక్షించారు. ముఖ్యంగా ప్రధాన రవాణా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రణాళిక చేసేటప్పుడు, వీలైన చోట మౌలిక సేవల కోసం ఉమ్మడి యుటిలిటీ కారిడార్లను అన్వేషించవలసిన అవసరం ఉందని ప్రధానమంత్రి చెప్పారు. సాంకేతిక, ఆర్థిక సాధ్యతలను దృష్టిలో ఉంచుకుని, ప్రణాళికా దశలోనే ఇలాంటి సమగ్ర విధానాలను పరిశీలించాలని మోదీ మంత్రిత్వ శాఖలను, రాష్ట్రాలకు సూచించారు. ప్రాజెక్టుల అమలులో వేగంతో పాటు, నాణ్యత ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీపడకూడదని మోదీ స్పష్టం చేశారు.

**NSD**

------------------------

**E-SHRAM PORTAL**

అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతను బలోపేతం చేయడంలో ముఖ్య భూమిక పోషించే ఇ-శ్రమ్ పోర్టల్ ఈరోజుతో ఐదేళ్లు పూర్తి చేసుకుంది. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ

ఆధ్వర్యంలో 2021లో ప్రారంభించిన ఈ పోర్టల్, దేశంలోనే మొట్టమొదటి ఆధార్-సీడెడ్ అసంఘటిత కార్మికుల జాతీయ డేటాబేస్‌ను సృష్టించింది. రిజిస్టర్ చేసుకున్న ప్రతి కార్మికునికి ఈ పోర్టల్ ప్రత్యేకమైన యూనివర్సల్ అకౌంట్ నంబర్‌ను అందిస్తుంది. సంక్షేమం, ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, అప్రెంటిస్‌షిప్, పెన్షన్ సేవలను అనుసంధానించే వన్-స్టాప్ డిజిటల్ వేదికగా ఇది రూపాంతరం చెందింది. ఈ పోర్టల్ లో 31.89 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ 'వన్-స్టాప్ సొల్యూషన్' 15 సామాజిక భద్రత, సంక్షేమ పథకాలను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది.

**NSD**

**------------------------**

**DELHI GOVT-LAKSHMI YOJANA**

ఢిల్లీ లక్ష్మి యోజన కింద అర్హులైన నాలుగు వేల మంది మహిళా లబ్ధిదారులకు ఢిల్లీ ప్రభుత్వం ఈరోజు ఆమోద పత్రాలను అందజేస్తుంది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రతి నెలా 2 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందుతుంది. ఈ పథకం కింద ఇప్పటివరకు తొమ్మిది లక్షల పదమూడు వేల మందికి పైగా మహిళలు నమోదు చేసుకున్నారు. ఆరు లక్షల 52 వేలకు పైగా దరఖాస్తులు పూర్తి వివరాలతో అందినట్టు ఢిల్లీ ప్రభుత్వం తెలియజేసింది. వచ్చే నెల 1వ తేదీ నుంచి మహిళా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఆర్థిక సహాయం జమ అవుతుందని ప్రభుత్వం తెలిపింది. 2026-27 ఢిల్లీ బడ్జెట్‌లో ఈ పథకం కోసం ఐదు వేల ఒక వంద పది కోట్ల రూపాయల కేటాయింపు జరిగింది. మహిళలకు ఆర్థిక భద్రత కల్పించి, వారిని స్వయం సమృద్ధి సాధించేలా చేయడమే ఈ పథకం లక్ష్యం.

**NSD**

**------------------------**

**FM CANDA AND US VISIT**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కెనడా, అమెరికాలలో తొమ్మిది రోజుల పర్యటన నిమిత్తం టొరంటోకు చేరుకున్నారు. కెనడాలో జరిగే నాలుగు రోజుల పర్యటనలో కెనడా ఆర్థిక

మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపైన్‌తో జరిగే తొలి ఆర్థిక సమావేశంలో సీతారామన్ పాల్గొంటారు. స్థూల ఆర్థిక పరిణామాలు, ఆర్థిక రంగ సహకారం, ద్వైపాక్షిక పెట్టుబడి అవకాశాలు, ఉమ్మడి అంతర్జాతీయ ప్రాధాన్యతలపై ఇరువర్గాలు అభిప్రాయాలను పంచుకోవడానికి ఇది ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఈ పర్యటన భారత్-కెనడా భాగస్వామ్యంలోని ఆర్థిక రంగ బలోపేతానికి తోడ్పడుతుంది. ఇంధనం, కృత్రిమ మేధస్సు కీలక ఖనిజాలు వంటి రంగాలకు చెందిన ప్రముఖ సీఈఓలు, అధ్యక్షులు, సీనియర్ ప్రతినిధులతో జరిగే పెట్టుబడి రౌండ్‌టేబుల్ సమావేశంలో కూడా సీతారమన్ పాల్గొంటారు. ఈ నెల 28 నుండి సెప్టెంబర్ 2 వరకు జరిగే అమెరికా పర్యటనలో భాగంగా సీతారామన్ చికాగో, న్యూయార్క్ నగరాలను సందర్శిస్తారు. G20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారు.

**NSD**

------------------------

**EID MILAD -Un -NABI**

ఈద్ మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని దేశంలోని వివిధ ప్రాంతాలలో మతపరమైన భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రవక్త ముహమ్మద్ జీవితం, బోధనలను తెలియజేసే మిలాద్ మెహ్ఫిల్స్ సీరత్ సదస్సులను ఈ సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారుల విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు.

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ బోధనలను స్మరించుకోవడానికి ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ ఒక సందర్భమని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ధర్మబద్ధమైన ప్రవర్తన, కర్తవ్య పాలన మార్గంలో నడిచేలా ప్రవక్త బోధనలు ప్రజలకు స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి అన్నారు. ప్రవక్త మహమ్మద్ ఉన్నత ఆదర్శాల

స్ఫూర్తితో సమ్మిళిత ,అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

ఈ పవిత్రమైన సందర్భం అందరిలోనూ దయ, సామరస్యం, పరస్పర గౌరవభావాలను పెంపొందించాలని, సోదరభావాన్ని బలపరచాలని ఉప రాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ పండుగ అందరికీ శాంతి, సంతోషాలు, ఐశ్వర్యాన్ని తీసుకురావాలని రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పర్వదినం ప్రపంచవ్యాప్తంగా ఐక్యతను, ఆనందాన్ని మరింత పెంపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దయాగుణం, సమాజానికి తిరిగి సేవ చేయాలనే స్ఫూర్తి ఎల్లప్పుడూ దేశప్రజలకు మార్గనిర్దేశం చేయాలని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

**NSD**

-------------------------

## Onam

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఈరోజు ఓనం పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. మలయాళ మొదటి మాసం చింగంలో వచ్చే ఈ పంటల పండుగను కేరళకు బలి చక్రవర్తి రాకకు గుర్తుగా జరుపుకుంటారు. చక్కని పూమాలలు, రంగురంగుల రంగవల్లికలు, ఓనసద్యగా పేర్కొనే రుచికరమైన భోజనం, వల్లంకలి గా పేర్కొనే సర్పిలాకార పడవ పందాలు, కైకొట్టి కళి నృత్యం మొదలైనవన్నీ ఓనం వేడుకల్లో భాగం.

ఓనం పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త పంట చేతికి వచ్చిన వేళ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే సందర్భమే ఓనం అని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు. ఓనం పండుగ కేరళ ,గొప్ప సంస్కృతిని, సోదరభావాన్ని చాటుతుందని ,భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రోత్సహిస్తుందని రాష్ట్రపతి ముర్ము అన్నారు.

ఓనం కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకునే ఒక ఉత్సాహభరితమైన పండుగ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ పండుగ సమాజంలో సంతోషం, ఐక్యత,  శ్రేయస్సు స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

ఈ ఆనందకరమైన సందర్భం అందరికీ శాంతి, శ్రేయస్సు, సంక్షేమంతో కూడిన  ఆనందాని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**HOME MINISTRY-KERALAM**

దక్షిణాది రాష్ట్రమైన కేరళ పేరును కేరళంగా మారుస్తూ కేంద్ర హోం శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం కేరళ రాష్ట్రం పేరు నిన్నటి నుంచి కేరళంగా అమల్లోకి వచ్చింది. ఆగస్టు 11న లోక్‌సభలో, మరుసటి రోజు రాజ్యసభలోనూ కేరళ పేరు మార్పు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ ఉత్తర్వులు జారీ చేశారు. అంతకుముందు ఈ నెలలోనే, కేరళ పేరును కేరళంగా మార్చే బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలపడంతో, ఆ బిల్లు చట్టంగా మారింది.

**NSD**

-------------------------

**India - morocca**

2030 నాటికి భారత్, మొరాకో మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం, పెట్టుబడులను, పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడం కోసం ఇరుదేశాలు ఒక లక్ష్యాన్ని

నిర్దేశించుకున్నాయి. భారత్-మొరాకో భాగస్వామ్యం దిశగా ...ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**------------------------**

**INDIA-SEYCHELLES MARITIME**

ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో, గ్రామీణ ఉపాధిని కల్పించడంలో, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంలో మత్స్య రంగం బ్లూ ఎకానమీ కీలక పాత్ర పోషిస్తుందని భారత్ సీషెల్స్ దేశాలు అభిప్రాయపడ్డాయి. సీషెల్స్ మత్స్య, వ్యవసాయ మంత్రి వాలెస్ కాస్ట్రో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో మత్స్య, పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించింది.

**NSD**

**------------------------**

**CHESS**

భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద, జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌పై 19-9 తేడాతో విజయం సాధించి 'గ్రాండ్ చెస్ టూర్' ఫైనల్‌లోకి దూసుకెళ్లాడు. రెండో క్లాసికల్ గేమ్‌ను గెలుచుకోవడంతో, చివరి రోజు తక్కువ నిడివి గల ఆటలు ప్రారంభమయ్యే సమయానికి భారత ఆటగాడు ఆరు పాయింట్ల భారీ ఆధిక్యంలో నిలిచాడు. టోర్నీ ఫైనల్‌లో ప్రజ్ఞానంద, టోర్నీ ఆరంభ ఫేవరెట్, డిఫెండింగ్ ఛాంపియన్ అయిన అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాతో తలపడనున్నాడు. ఈ టోర్నమెంట్‌లో టాప్ త్రీ స్థానాల్లో నిలిచే ఆటగాళ్లు వచ్చే ఏడాది జరిగే గ్రాండ్ చెస్ టూర్‌కు నేరుగా అర్హత సాధిస్తారు.

**NSD**

**------------------------**

**SJ** **MP-I**
**26-08-2026**
**REV PM-PRAGATI**

Prime Minister Narendra Modi reviewed infrastructure projects worth 30 thousand crore rupees at 53rd PRAGATI meeting in New Delhi yesterday. Prime Minister has stressed the need to explore common utility corridors for infrastructure services, wherever feasible, particularly while planning major transport and infrastructure projects. Mr Modi called upon Ministries and States to examine such integrated approaches at the planning stage itself, keeping in view their technical and economic feasibility. He said that speed of execution must be accompanied by uncompromising quality.

**BISHAL** **DP-I**
**26-08-2026**
**PM-KHELO INDIA DIALOGUE**

Prime Minister Narendra Modi will address Khelo India Dialogue tomorrow through video conferencing. Organized by Mera Yuva Bharat (MY Bharat), as part of the National Sports Day 2026 celebrations, the programme will be conducted across the country with participation of youth at two colleges in every district across States and Union Territories. It will bring together sports, youth leadership, civic responsibility, volunteering, fitness and nation-building on a common platform, providing a direct channel for young people to engage with the country's sporting ambitions, while ensuring that their ideas and perspectives become part of the continuing conversation on India's youth and sports ecosystem.

The programme will be followed by local interactions involving young participants, MY Bharat volunteers, local sportspersons and public representatives. A major feature of the initiative will be direct interaction between youth having interest in sports and leading Indian athletes and medal winners. A central feature of the programme will be Yuva Samvaad where Young participants will be invited to articulate their own ideas,

perspectives and aspirations. The dialogue will be structured around five themes, including Sports, Olympic Aspirations, Youth Leadership, Viksit Bharat and Nasha Mukt Yuva.

The Khelo India Dialogue aims to help the youth engage with country's sporting journey, share their aspirations, and contribute ideas for a stronger youth-led Viksit Bharat. It is being held in line with the Prime Minister Narendra Modi's vision of building a fit, disciplined and sporting nation, placing the aspirations of youth at the centre of the national development agenda.

**PRIYA/1039HRS**

**SJ** **MP-I**
**26-08-2026**
**HOME MINISTRY-KERALAM**

Union Home Ministry has officially notified Keralam as the new name for the southern state of Kerala, which came into effect from yesterday, 25th of August. This notification follows the passage of the Kerala Alteration of Name Bill in the Lok Sabha on August 11 and in the Rajya Sabha the next day. Earlier this month, President Droupadi Murmu gave assent to a Bill to rename Kerala as Keralam, turning the legislation into a Law.

**PRIYA/0754HRS** **BS** **EP-I**
**25.08.2026**

**PREZ-ONAM GREETINGS**

President Droupadi Murmu has extended greetings to people on the eve of Onam. In her message, the President said that Onam is an occasion to express gratitude to nature on arrival of the new harvest. President Murmu said that Onam celebrates the rich culture and spirit of brotherhood and promotes unity in diversity. The President said, boat races, folk dances, music and sports are important traditions associated with this festival that showcase the culture and values of Keralam. She expressed hope that the festival will bring happiness, peace, good health and prosperity to all, and inspire the citizens to contribute to the nation's

progress.

**<><>RISHU/ANAND/1930 H**

**SJ** **MP-I**
**26-08-2026**
**PM-ONAM**

Prime Minister Narendra Modi has extended greetings to the countrymen on the occasion of Onam. Sharing a social media post, the Prime Minister said that the vibrant festival is celebrated all over the world with great enthusiasm. Mr Modi wished that this festival further empower the spirit of happiness, togetherness, and prosperity.**PRIYA/0712**

**SJ** **MP-I**
**26-08-2026**
**SHAH-ONAM**

Home Minister Amit Shah has extended greetings to the people of Keralam on the occasion of Onam. Sharing a social media post, Mr Shah prayed that this joyous occasion usher in a year filled with peace, prosperity and well-being for all.

**PRIYA/0822HRS**

**SJ:JRS** **MP-I** **26.08.2026**
**EID MILAD -Un -NABI**

Eid Milad-un-Nabi, the birthday of Prophet Hazrat Muhammad is being celebrated with religious fervour in various parts of the country today."Milaad Mehfils"and "Seerat Conferences" will be held highlighting the life and teachings of Prophet Muhammad. Milad processions are also being taken out to mark the occasion. Elaborate security arrangements have been made for the occasion.

**SHAMIM IRFAN/URDU UNIT/MAIL/0701**.

**BS EP-I 25.08.2026**

**PREZ-MILAD UN NABI**

President Droupadi Murmu has greeted people on the eve of Eid-e-Milad-un-Nabi. In her message, the President said that the Eid-e-Milad-un-Nabi is an occasion to recall the preachings of Prophet Muhammad. President Murmu said that Prophet's teachings inspire citizens to follow the path of pious conduct and dutifulness. She said that the noble ideals of Prophet Muhammad inspire countrymen to contribute actively towards building an inclusive and developed country.

**<><>RISHU/ANAND/1923 HRS**

**SJ MP-I**

**26-08-2026 PM-MILAD-UN-NABI**

Prime Minister Narendra Modi has extended greetings to citizens on the occasion of Milad-un-Nabi. In a social media post, Mr Modi expressed hope that this occasion furthers togetherness and joy all around the world. The Prime Minister wished that the spirit of kindness and giving back to society always guide the countrymen.

**PRIYA/0716HRS**

**SJ DP-I**

**26-08-2026**

**VP-ONAM EID**

Vice President C P Radhakrishnan has extended greetings to everyone on the occasion of Onam. Sharing a social media post, the Vice President prayed that this cherished festival, which reflects Keralam's rich cultural heritage and timeless traditions, fill every home with happiness, good health and prosperity. Mr Radhakrishnan wished that the spirit of Onam strengthen harmony, unity and hope in the society.

The Vice President also shared best wishes to the citizens on occasion of Milad-un-Nabi. He wished that this sacred occasion inspire all to uphold the values of compassion, harmony and mutual respect, and strengthen the bonds of brotherhood. Mr Radhakrishnan expressed hope that the festival bring peace, happiness and prosperity to all.

**PRIYA/0913HRS**

**SJ:JRS MP-I 26.08.2026**

**E-SHRAM PORTAL**

The e-Shram Portal completes five years today marking a significant milestone in strengthening social security for India's unorganised workforce. Launched in 2021 by the Ministry of Labour and Employment, it created the country's first-ever Aadhaar-seeded National Database of Unorganised Workers. It gives every registered worker a unique Universal Account Number and has evolved into a one-stop digital platform integrating welfare, jobs, skilling, apprenticeship and pension services. With over 31.89 crore registrations, e-Shram has improved benefit delivery, portability and evidence-based policymaking. It advances the Government's vision of an inclusive, technology-driven social security ecosystem. The One-Stop Solution brings together 15 Social Security and Welfare Schemes on a single platform. These include Pradhan Mantri Shram Yogi Maan-Dhan Yojana, Pradhan Mantri Suraksha Bima Yojana, Pradhan Mantri Jeevan Jyoti Bima Yojana, National Social Assistance Programme, One Nation One Ration Card, Pradhan Mantri Awaas Yojana-Gramin and others.

**ANUPAM MISHRA/0656**

**BISHAL DP-I 26.08.2026**

**INDIA-SEYCHELLES MARITIME**

India and Seychelles have recognized the fisheries sector and the broader blue economy as critical pillars for driving economic growth, generating rural employment, and fostering sustainable development. The Ministry of Fisheries, Animal Husbandry and Dairying convened a high-level bilateral meeting with the Seychelles delegation led by Minister of Fisheries, Agriculture and Blue Economy of Seychelles, Wallace Cosgrow. The meeting held yesterday in New Delhi brought together senior officials and institutional representatives from both the nations to review existing frameworks, explore fresh avenues of mutual interest and establish a robust collaborative road map for sustainable marine resource utilization.

During the discussion, the Indian delegation underscored the deep-rooted maritime partnership between the two nations, reiterating India’s

steadfast commitment to expanding technical cooperation in fisheries, aquaculture, advanced scientific research, and capacity-building. Both sides noted that their close alignment remains vital for advancing socio-economic stability, food and nutritional security across the Indian Ocean Region. The high-level meeting concluded on a highly constructive and optimistic note, reaffirming a shared vision to translate diplomatic commitments into impactful, result-oriented action plans that secure long-term maritime prosperity for both India and Seychelles.

**SHIVANG/PRIYA/1018 HRS**

**SJA NP-I 25.08.2026**

**DELHI GOVT-LAKSHMI YOJANA (FOR MORN-26.08.26)**

The Delhi Government will hand over the approval letters to four thousand eligible women beneficiaries under the Delhi Lakshmi Yojana today. Under the scheme, eligible women will receive financial assistance of 2 thousand 500 rupees every month. A report:

**VC-SAUMYA (GNR MAIL)**

***The Delhi government has informed that more than nine lakh thirteen thousand women have registered for the scheme so far, and over six lakh 52 thousand applications have been finally submitted. The government said that the financial assistance will be credited directly to women beneficiaries bank account from 1st of next month. A provision of five thousand one hundred 10 crore rupees has been made for the scheme in the 2026-27 Delhi Budget. The objective of the scheme is to provide financial security to women and make them self-reliant. The Delhi government has also urged all eligible women to complete their online registration on time. Saumya Sharan for Akashvani News, Delhi.***

**<><>SAUMYA/ANUPAM/0054 HRS**

**SJ** **MP-II**
**26-08-2026**
**CHESS**

Indian Grandmaster R Praggnanandhaa cruised into the finals of the Grand Chess Tour's last leg after 19-9 win over Germany's Vincent Keymer. Having won the second Classical game, the Indian enjoyed a huge lead of six points coming into the final day on which games of shorter duration were played. He defeated Keymer in back-to-back rapid encounters to nearly seal his spot in the finals taking an unassailable 17-3 lead before another victory in the first game of blitz took his points tally to 19. Pragnanandhaa will take on pre-event favourite and defending champion Fabiano Caruana of the USA States in the event finale.

The top three finishers will automatically qualify for next year's Grand Chess Tour.

**VISHAL/PTI/0627**